31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
బుధవారం 15 జులై 2026 పేజీలు : 8

### నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు
## కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

-జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 14 :** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికా రులు, సిబ్బంది పనిచే యాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. మంగళ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్లో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, ప్రత్యేక విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నమోదైన నేరాల పరిస్థితి, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, చార్జ్ షీట్లు, నేర నియంత్రణ చర్యలు, శాంతిభద్రతల నిర్వహణ, ట్రాఫిక్ అమలు, సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారుల భద్రత తదితర అంశాలపై ఎస్పీ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, -2లో

### సింగరేణిని ముంచడంలో
# కెసిఆర్, రేవంత్‌కు తేడా లేదు

- కార్మికుల భవిష్యత్తు కోసం తాడిచర్ల కోల్ బ్లాక్
- సింగరేణి పై ప్రేమంటే 58 వేల కోట్ల బకాయిలు చెల్లించండి..
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి








**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ( గోదావరిఖని) జూలై 14 :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలోని వనరుల దోపిడీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా మంత్రులు, ఎమ్మెల్యేలు హోల్సేల్‌గా దుకాణాలు తెరిచారని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా రామ గుండం రీజియన్ లోని గోదావరిఖని సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు కార్మికులతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బొగ్గు గనుక ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్మికుల ఉద్దేశించి సుదీర్ఘంగా మాటా ్లడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోపిడి కోసం రిటైల్ షాపులను తెలిస్తే... మంత్రులు హోల్సేల్ దుకాణాలు తెరిచా రని... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయితే ఏకంగా పెద్ద హోల్సేల్ దుకాణమే తెరిచారని మండిపడ్డారు. సింగరేణి బొగ్గు పరిశ్రమ మన ఆత్మగౌరవమని, తెలంగాణ కు బంగారుగనిగా వర్ధిల్లుతున్న సింగరేణి బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిలువునా దోపిడీచేశాయని మండిపడ్డారు. సింగరేణి సంస్థను టిఆర్ఎస్ కాంగ్రెస్ బంగారు బాతుల వాడుకుందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఏకైక బొగ్గు పరిశ్రమ సింగరేణి సంస్థ అని... ఈ సంస్థ నుండి సరఫరా చేసే బొగ్గుతో దేశానికి వెలుగునిచ్చే విద్యుత్ పరిశ్రమలు ఏర్పడ్డాయని అలాగే స్టీల్ పరిశ్రమలు.. సిమెంట్ పరిశ్రమలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఎన్నో లాభాలను గడించిన సింగరేణి బొగ్గు సంస్థ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పుణ్యమా అని నష్టాలను చదివి చూస్తుందని విమర్శించారు. బొగ్గు గాని కార్మికులకు జీతాలు ఇవ్వాలంటే బ్యాంకుల నుండి ఓడిని తీసుకొని వేతనాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. 10 సంవత్సరాల కెసిఆర్ ప్రభుత్వ హాయంలో సింగరేణిని హరీష్ రావు కేటీఆర్ కవిత దోచుక తిన్నారని కిషన్ రెడ్డి ఈ సందర్భంగా ఆరోపించారు. కెసిఆర్ మూలంగానే సింగరేణికి కొత్త కోల్ బ్లాక్స్ రాలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సింగరేణి పై ఏమాత్రం ప్రేమ ఉన్న బొగ్గు సంస్థకు బకాయి ఉన్న 58 వేల కోట్ల రూపాయలను వెంటనే చెల్లించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగరేణిలో పనిచేస్తున్న 40 వేల మంది కార్మికుల ఆస్తి నాయిని కోల్బ్లాక్... తాడిచెర్ల కోల్ బ్లాక్ అని పేర్కొన్నారు. తాడిచెర్ల కూల్ బ్లాక్ సింగరేణికి ఒక బాహుబలి ప్రాజెక్టు అని... తాడిచెర్లలో 434 మిలియన్ టన్నుల బొగ్గు ఉందని అది పూర్తి నాణ్యమైన బొగ్గని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని బొగ్గు ఆధారిత పరిశ్రమలకు సింగరేణి నుండి సరఫరా చేయాల్సిన బొగ్గును ఆటంకాలు లేకుండా సరఫరా చేయాలని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బిఎంఎస్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎంపీ వెంకటేష్ నేత, బి ఎం ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యాదగిరి సత్తయ్య, నాయకులు కందుల సంధ్యారాణి, బలుమూరి వనిత, మెరుగు హనుమంత్ గౌడ్, సారంగపాణి, రావుల రాజేందర్, పిడుగు కృష్ణలు పాల్గొన్నారు.

### గోదావరి పుష్కరాలను
## కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం

- ధర్మపురి, కోటిలింగాల అభివృద్ధికి తొలి విడతలో రూ.117 కోట్లు మంజూరు.
- బాసర నుంచి భద్రాచలం వరకు పుష్కరాలకు ముందస్తు ప్రణాళికలు..
- భక్తులకు అన్ని సౌకర్యాల కల్పనకు ప్రత్యేక కార్యాచరణ
- అదనపు అభివృద్ధి పనులకు మరో రూ.50-60 కోట్ల ప్రతిపాదనలు
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





చురకలు విలేకరి, ధర్మపురి/ వెల్గటూర్ జూలై 14: 2027 గోదావరి పుష్కరాలను దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా అత్యంత వైభవంగా నిర్వహిస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. జూన్-2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మపురి, కోటిలింగాల పుణ్యక్షేత్రాల్లో వీఐపీ ఘాట్లు, సాధారణ స్నాన ఘాట్లు, ట్రాఫిక్ -2లో

### ఆరోగ్యవంతమైన పట్టణంగా
## తీర్చిదిద్దడమే లక్ష్యం



- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.
- రూ. 6.13 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 14 :** జగిత్యాలను పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జగిత్యాల మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో -2లో

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అందజేత



**చురకలు విలేఖరి వీణవంక జులై 14 :** వీణవంక మండల పరిధిలోని చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఎలకపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను (ప్రొసీడింగ్స్)వారితో కలిసి అందజేశారు.గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక పెల్లి లక్ష్మణ్,ఏలే మధుసూదన్ బోదాసు కొమురయ్య ,ఎండి సోహెల్ ,పల్లెపు రాజయ్య, బొంగుని రాజయ్య ,సదయ్య కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20 తర్వాత దేశవ్యాప్తంగా భారీ వర్షాలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై,14 :** ఈనెల 20 తర్వాత దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని తెలుగు రాష్ట్రా ల్లో వర్షాలు లేక అల్లాడుతున్న రైతులకు వాతావరణ శాఖ తీపి కబురు అందించింది. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ బంగాళాఖాతం నుండి పసిఫిక్ మహాసముద్రం వరకు విస్తరించిన 'ఇంటర్ ట్రాపికల్ కన్వర్జెన్స్ జోన్' ప్రభావంతో తేమతో కూడిన గాలులు పైకి ఎగిసిపడి భారీ మేఘాలు ఏర్పడుతున్నాయని దీని ప్రభావంతో 10 రోజులపాటు దేశవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని, ఇది రైతులకు పెద్ద ఊరటనిస్తుందని నిపుణులుఅంచనావేస్తున్నారు.

## మంథని చంద్రశేఖర్‌కు మహానంది అవార్డు




**చురకలు ప్రతినిధి,మంథని,జులై 14 :** సమాజంలో మ్యారేజ్ బ్యూరో సేవల ద్వారా అనేక కుటుంబాలకు తోడ్పాటు అందిస్తున్న మంథని పట్టణ వాస్తవ్యులు ప్రిన్సి మ్యారేజ్ బ్యూరో అధినేత మంథని చంద్రశేఖర్‌కు "మహానంది అవార్డు" దక్కింది. జై తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, తన కృషిని గుర్తించి ఈ గౌరవానికి ఎంపిక చేసిన అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత నిబద్ధతతో ప్రజాసేవ చేస్తానని హామీ ఇచ్చారు.

# గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి... నిర్వహణ, బైపాస్ రోడ్లు, రహదారుల విస్తరణ, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాలు, టాయిలెట్లు తదితర మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, ఉగ్ర నరసింహస్వామి ఆలయం, కోటిలింగాల దేవస్థానం పునర్నిర్మాణ, పునరుద్ధరణ పనులను పరిశీలించారు. చేపట్టాల్సిన పనుల ప్రణాళికలు, అంచనాలు, కాలపట్టికలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని నాణ్యతతో, వేగంగా పూర్తి చేసేలా తగిన సూచనలు అందించారు. తొలి విడతలో ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరూ భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో జీవించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 2027 గోదావరి పుష్కరాల నిర్వహణను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దేశం మొత్తం తెలంగాణ వైపు చూసేలా, కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జులై-2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేబినెట్ ఉపసంఘం నిర్ణయం మేరకు బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంబడి ఉన్న ప్రధాన దేవాలయాల పునరుద్ధరణతో పాటు పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.1,000 కోట్లను కేటాయించిందనిఅందులో ధర్మపురి, కోటిలింగాల పుష్కరాల ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, రహదారుల విస్తరణ, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తొలి విడతలో రూ.117 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ధర్మపురి అభివృద్ధికి మరిన్ని పనులను ప్రతిపాదిస్తూ అదనంగా రూ.50 నుంచి రూ.60 కోట్ల వరకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇందులో అమ్మ ఫంక్షన్ హాల్ సమీపంలో వంతెన నిర్మాణం ద్వారా సంతోషిమాత ఆలయానికి అనుసంధానం, ప్రత్యేక వీఐపీ ఘాట్ నిర్మాణం, కోటిలింగాల ఆలయం సమీపంలో డబుల్ రోడ్డు నిర్మాణం వంటి కీలక ప్రతిపాదనలు ఉన్నాయని వివరించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులను స్వయంగా పరిశీలించి అవసరమైన నిర్ణయాలు తీసుకునేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ధర్మపురి, కోటిలింగాలను సందర్శించారని, అధికారులు నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా బాసర, కాళేశ్వరం, వేములవాడ, యాదాద్రి, భద్రాచలం వంటి ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుగ్రహం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, తెలంగాణ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని, గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అదన పు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, గ్రంథాలయం చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల ఆర్.డి.ఓ. మధుసూ దన్, దేవాలయం ఈవో, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, పంచాయతీ రాజ్ ఏఈ లు, రోడ్డు భవనాల శాఖ ఏఈ లు, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి.... జులై--2026 మాసానికి సంబంధించిన మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా జగిత్యాల మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వార్డుల వారీగా నిర్వహించిన స్వచ్ఛ భారత్ అవగాహన సదస్సులకు దేశ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరూ పార్టీలకు అతీతంగా సమిష్టిగా పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.జగిత్యాల పట్టణాన్ని ఆనుకుని ఉన్న చెరువులను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమృత్ పథకం ద్వారా మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకొని, సంబంధిత కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఆయా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ సమింద్ల వాణి శ్రీనివాస్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మెరుగైన మౌలిక వసతుల కల్పనతో సమగ్ర అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని తెలిపారు. రూ. 6 కోట్ల 13 లక్షల అంచనా వ్యయంతో జగిత్యాల పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని అన్ని వార్డులు, నూతన హౌసింగ్ కాలనీలలో రోడ్లపై గుంతలు పూడ్చడం, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని జేసీబీల ద్వారా డ్రైన్లు, కాలువలను శుభ్రపరచడం, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పబ్లిక్ టాయిలెట్లను పూర్తిస్థాయిలో ప్రజల వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని కౌన్సిల్ నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం జాతీయ జల మిషన్ కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణపై అవగాహన కల్పిస్తూ సభ్యులందరూ జల ప్రతిజ్ఞ చేశారు. ప్రతి నీటిని ఒడిసి పట్టి రాష్ట్రంలోనే జగిత్యాలను ఇంకుడు గుంతల నిర్మాణంలో జగిత్యాలను అగ్రగామిగా నిలుపుదామని కమిషనర్ కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ సత్యప్రణవ్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు ...

మొదటి పేజీ తరువాయి.... విచారణ వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం, ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో దోష నిరూపణ రేటును పెంచేలా కృషి చేయాలన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ, చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పనిచేయాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో భాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో,గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్ షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. విద్యాసంస్థలు, యువత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస ప్రోత్సాహకాలు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన, గణేష్, దుర్గ ,దసరా, బతుకమ్మ పండగలు ప్రశాంతంగా జరగడంలో ప్రముఖ పాత్ర వహించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# గిరిజన పండుగ..శీత్ల భవాని వేడుక

**-శీత్ల భవాని వేడుకలలో తండల వాసులు సాంప్రదాయ వస్త్రాలతో అటవిలో పూజలు**

**-నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు తరలిన గిరిజనులు**





**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (14) :** గిరిజనుల ఆరాధ్య దైవం శీతాభవాని అమ్మవారి వేడుకలు ఘణంగ జరిగాయి. మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్రపుర్,డబ్బ, వేములకుర్తి,తిమ్మపుర్ తండ,ఫకీర్ కోండాపుర్ తండాలు శిత్ల భవాని ఉత్సవాలకోసం ఒక్కరోజు ముందంగానే ముస్తా బయ్యాయి.అడవి బిడ్డల ప్రత్యేక పండుగగా శీతా భవానిని వేడుకుంటారు.వర్షాకాలం ఆరంభమై పెద్దపూసల కార్తీలో గిరిజన తండాలో శీతా పండుగ జరుపుకోవడం ఆనవాయితీ.జూలై తొలి, రెండో మంగళవారాల్లో సంప్రదాయ బద్దంగా పండుగ జరుపుకుంటారు.తండాల పోలిమేర్ల వద్ద శీత్ల భవానిని ప్రతిష్టించి యువతులు బోనాలు,తదితర పుజ సామగ్రి నైవేద్యంను ఎత్తుకుని అక్కడికి చేరుకుంటారు.కోళ్లు,మేకలు,గొర్రెలను బలిచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. పశువులన్నిం టినీ ఒక చోట చేర్చి బలి ఇచ్చిన మేక పేగు మీదుగావాటిని దాటిస్తారు.బావి నుంచి తెచ్చిన నీటిని వాటిపై చల్లుతారు.ఆ కారణంగానే దీనికి దాటుడు పండుగగా పేరొచ్చింది. గిరిజన యువతుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి.

**నైవేద్యాలతో అటవీ ప్రాంతాలకు..**

శీత్ల భవాని వేడుకలను పురస్కరించుకుని ఉదయమే గిరిజనులు తండలనుండి నైవేద్యాలతో ఊరేగింపుగా అటవీ ప్రాంతానికి తరలివెళి. అక్కడ తమ దేవ తలైన శీత్ల భవాని, తుల్జా భవాని, మసూరి భవాని,అంబ భవాని, దుర్గా భవాని, మాతలకు మొక్కులు చెల్లించుకున్నారు.పిల్లపాపలు,పశు సంపద బాగుండాలని,పంటలు సంమృద్ధిగా పండాలని,వర్షాలు బాగా కురువాలని పూజలు చేశారు. అనంతరం గిరిజన మహిళల నృత్యాలు చేశారు.శీతా భవాని తల్లిని ప్రధాన దేవతగా కొలుస్తారు.పెళ్లికాని యువతులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మంచి వరుడు దొరకాలని వేడు కున్నారు.మూడురోజుల పాటు జరుపుకునే ఈ పండుగ కోసం సుదూర ప్రాంతాల్లో ఉద్యోగాలు,వ్యాపారాల రీత్యా స్థిరపడినవారు సైతం స్వగ్రామాలకు చేరుకుని ఉచ్చవాలలో పాల్గొన్నారు.

**ప్రతి సవత్సరం తండలో ఉత్సవాలు**

**బుక్య దత్త్రద్రి నాయక్**

ప్రతి సవత్సరం శీత్లభావని అమ్మవారికి తండలోనుండి ప్రతి ఇంట్లో నుండి నైవేద్యంతో అటవిలో ఉన్న అమ్మవారి కీ సాంప్రదాయం బద్దంగా వెళ్ళి మెక్కులు చెల్లించి.పిల్లపాప,పాడి పంటలను చల్లంగా చుడలని అమ్మను వేడుకోని వనంలోనే వనభోజనాలు చెసివస్తాం.

**అమ్మవారి ని కోలిస్తె కోరికలు నెరవేరుతాయి**

**బుక్య లలిత బాయి**

శీతాభవాని అమ్మవారిని కొలిస్తే కోరికలు నెరవేరుతాయి. పశుసంపద, పంటలు,ఆయురారోగ్యాలతో ఉండా లని పండగ రోజు అమ్మవారిని కొలుస్తాం.పిండి నైవే ద్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లి మొక్కులు చెల్లించుకుంటాం.ఏటా ఇదే మాసంలో పండుగ జరు పుకోవడం ఆనవాయితిగా వస్తుంది.

**సాంప్రదాయ బద్దంగా వెళ్ళి పుజిస్తున్నం**

**బుక్య గంగారాం నాయక్**

గతకోన్ని సవత్సరల నుండి అనవాయితిగా వర్షకాలం మెదలు తండ లలో పుర్వికులు అచరంగా వస్తున్న ఉత్సవాలు మహిళలు,చిన్నారులు గిరిజన సాంప్రదాయం ప్రకారం దప్పు చప్పులతో మహిళలు,చిన్నరులు అటా పాటలతో అటవి ప్రాతం చెరుకుని అమ్మవారిని పుజించి మెక్కలు చెల్లించుకుంటాం.

**పుర్వికుల అచారలు ఇప్పటికి అచరిస్తున్నాం**

**బుక్య బాపులాల్ నాయక్**

అశడమాసంకు ముందు వచ్చె వారంలో పుర్వకుల అచారలు మేము ఇప్పటికీ అచరిస్తున్నాం.అటవీలో సిత్లభవని అమ్మవారికీ సాప్రదాయ బద్దంగ పిల్ల జల్ల అంత కలిసి వెళ్లి పుజలు చేసి వస్తున్నం.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- వేములకుర్తి పల్లే దవాఖాన ఎంఎల్ హెచ్ పి రమ్య**



**చురకలు విలేకరి ఇబ్రహపట్నం జులై (14) :** సిజనల్ వ్యాదులపట్ల అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ పల్లే దవాఖాన ఎంఎల్ హెచ్ పి రమ్య అన్నారు.మంగళవారం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,ప్రాథమిక పాఠశాల, బండమిదిబడి లలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యపరిక్షలు చెసి వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులు అయిన డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్, విరేచనాలు,జలుబు,ఫ్లూ తదితర వ్యాధుల లక్షణాలు,నివారణ చర్యల గురించి విద్యార్థులు,ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అనతరం మాట్లాడుతూ పరిశుభ్రమైన తాగునీరు తాగడం, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం,దోమల నివారణకు దోమతెరలు వాడడం,చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలని,జ్వరం వస్తే స్వీయ వైద్యం చేయకుండా వెంటనే ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ శిబిరంలో ప్రధానోపాధ్యాయులు కోదండపాణి,గంగమణి,శంకర్,ఏఎన్ ఎం సుజాత ఆశ లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై కేసు నమోదు చేయాలి

**- భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (14) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పైన కేసు నమోదు చేయాలని మంగళవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి నాయకులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పైన పిర్యదు చేశారు. ముఖ్యమంత్రి మంత్రి అయి ఉండి నాయకుల ను రెచ్చగొట్టే విదంగా మాట్లాడడం రైతులు కష్టం కాలంలో ఉండగా కాళేశ్వరం నీళ్లు ఇస్తే కెసిఆర్ ఎక్కడ గొప్ప నాయకుడు అవుతాడు అని కక్ష తో రైతు లకు అన్యాయం చేయడం కరెక్ట్ కాదని నాయకులు కోరారు. ఈకార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బద్దం గోపి, సింగిల్ విండో చేర్మెన్ జిల్లాల పవన్,నాయకులు నేమురి సత్యనారాయణ,ఏలేటి చిన్న రెడ్డి, రెబ్బటి రాజేందర్,అలిశెట్టి మోహన్, నేమురి నరేష్, సుంకేం శేఖర్, పడాల రాజేందర్, పాశం వీపుల్, పడాల నగేష్, పడాల రాజేందర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమిపూజా



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జులై (14) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు రూపాయలు ఐదు లక్షలతో గిరిజన తండలలో రెండు రోడ్లలను సర్పంచ్ తరి రామనుజం భూమి పూజ చేసి ప్రారంభించారు. వార్డుల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు తో అభివృద్ధి చేయనున్నట్లు సర్పంచ్ తెలిపారు. రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బర్మ మల్లయ్య, వార్డుల సభ్యులు దోనికెన రాజేష్,చిట్యాల రాజ్ కుమార్, బుక్య కైలాష్,పుప్పాల నాగేష్, బుక్య రమేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**-కోరుట్ల ఆర్డీవో ఎల్ జివకర్ రెడ్డి**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జులై (14) :** ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతంగా పుర్తి చేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల ఆర్డీవో ఎల్ జివకర్ రెడ్డి అన్నారు.ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్, తిమ్మపుర్,వేములకుర్తి గ్రామలలో ఎస్ఐఆర్ ప్రకియను మంగళవారం ఆర్‌డిఓ పరిశీలించారు. ఈసందర్భంగా బిఎల్ఓల పనీతిరును పరిశీలించి.ప్రక్రియ వేగవంతం చెసి నిర్ణిత గడువులోగ పుర్తి చెయ్యలన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘ అదేశలమేరకు మండలంలోని 37 బిఎల్ ఓ లకు ఎప్పకప్పుడు సుచనలు చేయ్యలని తహశీల్దార్ వరప్రసాద్‌కు సుచన చేశారు.ఎన్యుమరేటర్ ఫాంలను నింపెందుకు పంచాయతీ కార్యదర్శులు,కారోబారోలు సహకారాన్ని తిసుకోని జులై 24లోగ సర్ ప్రకియ పుర్తి కావలని సుచించారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ వరప్రసాద్ ,బిఎల్ ఓలు,అయాగ్రామల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పక్కన అక్రమ సిట్టింగ్‌లు

**-వాహనదారుల అవస్థలు**



**చురకలు విలేకరి ఎండపల్లి, జూలై 15 :** ఎండపల్లి మండల కేంద్రంలోని ఓ వైన్స్ షాప్ వద్ద ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన సిట్టింగ్‌లు, రహదారిపై కార్లు, బైక్‌ల అక్రమ పార్కింగ్‌తో జగిత్యాల-ధర్మారం ప్రధాన రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటికే ఇదే ప్రాంతంలో రెండు మూడు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం కూడా చోటుచేసుకుందని స్థానికులు చెబుతున్నారు.ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించగా, అనుమతి లేని సిట్టింగ్‌లు, షాపులను గుర్తించి వెంటనే నోటీసులు జారీ చేసి తొలగిస్తామని తెలిపారు.అలాగే ఎక్సైజ్, పోలీసు శాఖలు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ సిట్టింగ్‌లు,రహదారిపై పార్కింగ్‌ను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 14 :** ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ జడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల పట్టణంలో విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో




ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని పేర్కొన్నారు. అలాంటి తెలంగాణలోనే నేడు ఉపాధ్యాయులు తమ హక్కుల కోసం రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా విస్మరించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి వల్లే ఉపాధ్యాయులు ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యాయుల కు 51శాతం పీఆర్సీ అమలు చేసి వెంటనే ఫిట్‌మెంట్ ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్‌డీఏ బకాయిలు, ఇతర బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్) అమలు చేసి, సీపీఎస్‌ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులకు సమస్యలు లేనప్పుడే వారు విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లకు బీఆర్‌ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని దావ వసంత సురేష్ కోరారు.

# బీజేపీకి గుడ్‌బై చెప్పిన డాక్టర్ రఘు

## -తెలంగాణ రక్షణ సేనలో చేరిక

**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూలై 14 :** బీజేపీ పార్టీకి రాజీనామా చేసి గుడ్ బై చెప్పిన డాక్టర్ రఘు తెలంగాణ రక్షణసేనలో చేరనున్నట్లు ప్రకటించారు. ఈ నెల 19న కోరుట్లలోని కావేరి గార్డెన్స్‌లో కవితమ్మ ఆధ్వర్యంలో నిర్వహించే సభలో అధికారికంగా తెలంగాణ రక్షణ సేనలో చేరనున్నట్లు తెలిపారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవితమ్మ ప్రకటించిన పంచజన్యం సంకల్పం తనను




ఆకర్షించిందని, ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి కల్పన, వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారత వంటి లక్ష్యాల సాధన కోసం తెలంగాణ రక్షణ సేనలో చేరుతున్నానని వెల్లడించారు. ప్రాంతీయ పార్టీల్లో ఉంటే కార్యకర్తలకు తగిన గుర్తింపు, ప్రాధాన్యం లభిస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. 2001లో మెట్‌పల్లిలో వైద్య వృత్తిని ప్రారంభించి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నానని, 2002లో నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్‌ను స్థాపించి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన విద్య, వైద్యం, సామాజిక సేవల అంశాలకు ప్రాధాన్యం ఇవ్వడం తమ ట్రస్ట్ ఆశయాలకు దగ్గరగా ఉండటంతో ఆ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ ప్రయాణానికి ప్రజల ఆశీర్వాదం, మద్దతు కోరారు. బీజేపీలో పనిచేసిన సమయంలో కార్యకర్తల సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 60 వేల ఓట్లు సాధించామని, పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల బీజేపీ పార్టీకి గుడ్ బై చెప్పవలసి వచ్చిందన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సుకేందర్ గౌడ్, రెండ్ల రాజన్న, నల్ల వెంకటేష్, అడ్లగట్ట సంతోష్ పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో వ్యూహాత్మక నైపుణ్యం అవసరం

## -జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 14 :** శాంతిభద్రతల పరిరక్షణలో వ్యూహాత్మక నైపుణ్యం అవసరమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శాంతిభద్రతలను మరింత సమర్థవంతంగా పరిరక్షించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు బలగాలు సమన్వయంతో వేగంగా స్పందించేలా తీర్చిదిద్దే లక్ష్యంతో సివిల్ పోలీసు, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్), క్విక్ రెస్పాన్స్ టీమ్ (క్యూఆర్) సిబ్బందికి 'మాక్ ఆపరేషన్ డ్రిల్' పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ గ్రౌండ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు, అల్లర్లు, నిరసనలు, సామూహిక ఘర్షణలు వంటి సందర్భాల్లో పోలీసు సిబ్బంది చట్టబద్ధంగా, సంయమనంతో, వ్యూహాత్మకంగా వ్యవహరించే నైపుణ్యాన్ని



పెంపొందించుకోవడం అత్యంత అవసరమన్నారు. పోలీసు ప్రతి పరిస్థితిని ముందుగానే అంచనా వేసి, తగిన వ్యూహంతో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తి నప్పుడు సంయమనంతో వ్యవహరిస్తూనే, చట్టబద్ధంగా అల్లరి మూకలను అదుపు చేయాలి. నిరంతర సాధన ద్వారానే క్లిష్ట సమయాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించగలం అని పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో ఎంతో దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా తరచూ ఇలాంటి శిక్షణలు నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు అనుసరించాల్సిన వ్యూహాలపై సిబ్బందికి ప్రత్యక్ష అవగాహన కల్పించారు, లాఠీ డ్రిల్, ఫైరింగ్ గుంపులుగా చేరి అల్లర్లు సృష్టించే వారిని చెదరగొట్టే సమయంలో లాఠీఛార్జ్ చేసే విధానం, గ్యాస్ గన్ పేల్చే పద్ధతులపై శిక్షణ ఇచ్చారు. అల్లరి మూకలు ఆకస్మికంగా దాడికి దిగినప్పుడు, స్వీయ రక్షణ పాటిస్తూనే వారిని ఎలా నిలువరించాలనే అంశంపై మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్, కరుణాకర్, రాజకుమార్, లక్ష్మీనారాయణ, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మండల కాంగ్రెస్ సంస్థాగతనియామకాల్లో విశ్వకర్మలకు ప్రాధాన్యత నివ్వాలి

## -విశ్వకర్మ సంఘం జిల్లా నాయకుడు, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ విశ్వకర్మ



**చురకలు విలేకరి ఎండపల్లి జులై 14 :** కాంగ్రెస్ పార్టీ మండల సంస్థాగత నియామకాల్లో విశ్వకర్మలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని విశ్వకర్మ సంఘం జిల్లా నాయకులు, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్ ఓ ప్రకటనలో కోరారు. పార్టీకి విధేయతగా, అంకితభావంతో పనిచేస్తూ పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీని నమ్ముకుని ఉండి, పార్టీ అధికారంలోకి రావడానికి శాయశక్తుల కృషిచేసినప్పటికీ జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నియమాకంలో విశ్వకర్మ సామాజిక వర్గాన్ని విస్మరించి మొండి "చేయి" చూపారని, మండల కాంగ్రెస్ పార్టీ, అనుబంధ సంఘాల కార్యవర్గ నియామకాల్లో నైనా విశ్వకర్మలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు.

# మైనర్ బాలిక వేధింపుల కేసులో నిందితుడికి మూడేళ్ల జైలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూలై 14 :** మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి, ఆమె కుటుంబ సభ్యులపై దాడి చేసిన కేసులో నిందితుడికి మంగళవారం ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.7,600 జరిమానా విధించింది. పోలీసులు వివరాల ప్రకారం 2022 ఆగస్టులో మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని మైనర్ బాలికను దుబ్బాక తిరుపతి ప్రేమ పేరుతో వేధించాడు. ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి కుటుంబ సభ్యులపై దాడి చేయడం, అసభ్యంగా దూషించడం, బెదిరించడంతో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ చిరంజీవి సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి సమగ్రంగా దర్యాప్తు చేసి ఛార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణారావు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కోర్టు డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి సి.రత్న పద్మావతి నిందితుడు దుబ్బాక తిరుపతిని దోషిగా తేల్చి శిక్ష విధించారు.

**మహిళల భద్రతకు ప్రాధాన్యత**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ మహిళల భద్రతకు పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు తమపై జరిగే వేధింపులు, లైంగిక దాడులు లేదా ఇతర అన్యాయాలపై భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా, నిందితులకు కఠిన శిక్షలు పడేలా పోలీసు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పటిష్ట దర్యాప్తు చేస్తామని, నేరాలకు పాల్పడిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. ఈ కేసులో కృషి చేసిన పీపీ రామకృష్ణారావు, ఎస్.ఐ చిరంజీవి, సీఎంఎస్ ఎస్.ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ హరీష్, సీఎంఎస్ కానిస్టేబుల్ శ్రీధర్‌లను ఎస్పీ అభినందించారు.

# రైతు వేదికల్లో రైతు నేస్తం కార్యక్రమం



**చురకలు విలేకరి, కొడిమ్యాల, జూలై 14 :** కొడిమ్యాల మండలం పూడూరు, తిర్మలపూర్ రైతు వేదికలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఎల్ నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదల, లోటు వర్షపాత నమోదును వివరిస్తూ రైతులకు ఆరుతడి పంటల సాగు చేసుకోవాలని సూచించారు. వరి పంట తగ్గించి, నీరు తక్కువయ్యే పంటల సాగు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులతో మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి, ఏఈఓలు రాజేష్, శ్రీలత, తిర్మలాపూర్ పాక్స్ వైస్ చైర్మన్ సురేష్‌రావు, అభ్యుదయ రైతు వెల్ముల రామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# మంత్రి కిషన్ రెడ్డికి భూ నిర్వాసితుల కమిటీ వినతి

**-డేంజర్ జోన్ నిర్వాసితుల పునరావాసం వేగవంతం చేయాలని శాత్‌రాజ్‌పల్లిలో అక్రమ కట్టడాలపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



**చురకలు ప్రతినిధి,మల్హార్‌రావు, జూలై 14 :** తాడిచెర్ల-కాపురం గ్రామాల జెన్కో భూ నిర్వాసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసరపు రవి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి రెండు కీలక వినతిపత్రాలు సమర్పించారు. తాడిచెర్ల డేంజర్ జోన్‌లోని నిర్వాసితుల పునరావాస ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు,తాడిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శాత్‌రాజ్‌పల్లి గ్రామంలో జరుగుతున్న అసైన్మెంట్ భూముల అక్రమ విక్రయాలు,అక్రమ కట్టడాలను అరికట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కేసరపు రవి మాట్లాడుతూ, తాడిచెర్ల డేంజర్ జోన్‌లోని ఇండ్లను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తెలంగాణ జెన్‌కో ఈ ఏడాది మే 26న జిల్లా కలెక్టర్ ఖాతాలో నిధులు జమ చేసినప్పటికీ, దాదాపు రెండు నెలలు గడిచినా జిల్లా యంత్రాంగం ఇప్పటివరకు ఎలాంటి సర్వే నిర్వహించలేదని,నిర్వాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ప్రక్రియను ప్రారంభించలేదని తెలిపారు. డేంజర్ జోన్‌లో ప్రజలు ప్రాణభయంతో జీవిస్తున్నారని,కేంద్ర మంత్రి జోక్యం చేసుకుని జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసి వెంటనే సర్వేచేపట్టి పునరావాస ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదే విధంగా తాడిచెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని శాత్‌రాజ్‌పల్లి గ్రామంలో సింగరేణి తాడిచెర్ల కోల్‌బ్లాక్-2 ప్రాజెక్టు నేపథ్యంలో అసైన్మెంట్ భూములను చట్టవిరుద్ధంగా విక్రయిస్తూ, అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. భవిష్యత్తులో నష్టపరిహారం పొందాలనే ఉద్దేశంతో ఇతర ప్రాంతాల వ్యక్తులు కూడా భూములు కొనుగోలు చేసి అనధికార నిర్మాణాలు చేపడుతున్నారని,దీనివల్ల నిజమైన భూ నిర్వాసితుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.గతంలో తాడిచెర్లలో జరిగిన అక్రమ నిర్మాణాల కారణంగా నష్టపరిహారం చెల్లింపుల్లో తీవ్ర జాప్యం ఏర్పడిందని గుర్తు చేస్తూ, అదే పరిస్థితి శాత్‌రాజ్‌పల్లిలో పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికే నిర్మించిన అక్రమ కట్టడాలను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు,కొత్తగా ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా జిల్లా కలెక్టర్,రెవెన్యూ,గ్రామపంచాయతీ, సింగరేణి, పోలీసు శాఖ అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు.తాడిచెర్ల కోల్‌బ్లాక్--2ను సింగరేణికి కేటాయించడంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీసుకున్న చొరవకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేసిన కేసరపు రవి, ఇప్పుడు కూడా డేంజర్ జోన్ నిర్వాసితుల పునరావాసం, శాత్‌రాజ్‌పల్లిలో అక్రమ నిర్మాణాల నియంత్రణ అంశాల్లో ప్రత్యేక చొరవ తీసుకుని నిజమైన భూ నిర్వాసితుల హక్కులను పరిరక్షించాలని కేంద్ర మంత్రిని కోరారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**-పట్టణ ఆధ్యక్షులు చెన్ని బాబు,ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 14 :** ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్)తో రాష్ట్రంలోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఏఎంసీ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామ్ రెడ్డి  అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గన్న గోని బాలగౌడ్ కు 50వేలరూపాయలు ధ్యాగం సంతోష్ కు 35 వేల రూపాయల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మంగళవారం  కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు  మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్  వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం  కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు  లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

# స్కాలర్ షిప్‌ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూలై 14 :** పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లా డిమాండ్ డిమాండ్ చేశారు.చలో సెక్రటేరియట్ కు వెళ్ళే ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టుల కు ఖండన వెంటనే విడుదల చేయాలి.రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేవిధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని,పెండింగ్లో ఉన్న ఫీజు రీయాంబర్స్‌మెంట్ మరియు స్కాలర్ షిప్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్)ఎన్‌ఎఫ్ఐ డబ్ల్యు యు జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల,జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లు డిమాండ్ చేశారు. "విద్యా హక్కు వ్యాపారం కాదు" అని మేము ఎన్‌ఎఫ్ఐ డబ్ల్యూగా స్పష్టం చేస్తున్నాం. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు,ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) జూలై 14న"చలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి, పోలీసులు అక్రమంగా మరియు ముందస్తుగా  ఏఐఎస్ఎఫ్ నాయకులు కామ్రేడ్ రేణికుంట్ల ప్రీతం, సాగర్ మరియు సురేష్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించ డాన్ని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ తీవ్రంగా ఖండి స్తోంది.ఇది విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం మరియు ప్రజాస్వామ్య



హక్కుల ఉల్లంఘున. అరెస్టు చేసిన నాయకులను వెంటనే మరియు బేషరతుగా విడుదల చేయాలని శనిగరపు తిరుమల, రేణికుంట్ల రమాదేవి  లు రాష్ట్ర  ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలపై స్పందించి, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి, మహిళా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని ఎన్‌ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నుల పంపిణీ



**చురకలు ప్రతినిధి,మంథని జూలై 14 :** మంథని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు.మాజీ జెడ్పిటిసి మూల సరోజన పురుషోత్తం రెడ్డి తల్లి చిదురాల సుగుణమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మూల సరోజన పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ,"మా తల్లి గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటుబుక్కులు పంచడం ఎంతో సంతోషంగా ఉంది.నేను కూడా ఇదే పాఠశాలలో చదివాను.ఇదే మా సొంత ఊరు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి.చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు,భవిష్యత్తు లభిస్తాయి. పాఠశాలకు,ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి" అని విద్యార్థులకు సూచించారు.రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య,వార్డు మెంబర్ కావటి సందీప్,సుగుణమ్మగారి కుమారులు చిదురాల రమేష్ రెడ్డి,సురేందర్ రెడ్డి, బంధువు వేణుగోపాల్ రెడ్డి,విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి డిగంబర్,లోకేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్, ఇన్చార్జి శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకన్న,రాధిక, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## 783 మంది ఓటర్లకు పూర్తి అయిన 560ఓటర్ల సర్ఫామ్‌లు

**-32 డెత్,సిఫ్ట్,మ్యారేజ్,డబల్ పిలప్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూలై 14 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పదవ వార్డులో మొత్తం 783 ఓటర్లకుగాను 560ఓటర్ల సర్ ఫామ్‌లు 32 డెత్,సిఫ్ట్,మ్యారేజ్,డబల్‌ఫామ్స్ పూర్తి చేయడం జరిగిందని బిఎల్ వో ఆంగన్‌వాడీ ఉపాధ్యాయులు సుంకరి బాలనర్సమ్మ తెలిపారు.సర్ ఫామ్స్ పూర్తి చేయని వారు ఈ నెల 18వ తేదీ వరకు పూర్తి చేసి పదవ వార్డులో 100శాతం పూర్తి కావాడానికి సహకరించాలని ఆమే కోరారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని "కప్పతల్లి ఆట"



**చురకలు విలేఖరి వీణవంక జూలై 14 :** వీణవంక మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో వర్షాలు కురవాలని మంగళవారం రైతాంగం సుభిక్షంగా ఉండాలని గ్రామ ప్రజలు సంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆట నిర్వహించారు. సర్పంచ్ గజ్జల మొగిలయ్య పాల్గొని, గ్రామ ప్రజలతో కలిసి దేవునికి ప్రత్యేక పూజలు చేశారు. పంటలు సమృద్ధిగా పండాలని, చెరువులు నిండాలని, ప్రతి రైతు కుటుంబం ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.వర్షాలు లేక రైతన్నలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## మల్టీ వన్ జోన్‌లో జె సి, సిటిఓ

# నూతన కార్యాలయాలు మంజూరు చేయండి



**-ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

**చురకలు విలేఖరి,కరీంనగర్, జులై, 14 :** రాష్ట్రంలో మల్టీవన్ జోన్‌లో నూతన వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ కార్యాలయానికి కాళేశ్వరం డివిజన్‌గా రామగుండంలో మంజూరి చేసినట్లయితే చాలా బాగుంటుంది అని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ వ్యవస్థ స్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వాణిజ్య పన్నుల డి సి పోస్టును జాయింట్ కమిషనర్ పోస్టుగా మంజూరు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సంజయ్ జాజు వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ తెలంగాణ వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ ఎం రఘునందన్‌రావులకు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి మల్టీ వన్ జోన్‌లో ఉమ్మడి జిల్లాలుగా ఉన్న ఆదిలాబాద్ కరీంనగర్ వరంగల్ ఖమ్మం మహబూబ్ నగర్ మెదక్ జిల్లాలలో 10 నుంచి 15 నూతన సిటిఓ కార్యాలయాలను ఆ ప్రాంతాలలో మంజూరు చేయాలని మహమ్మద్ ముజాహిద్‌హుస్సేన్ విజ్ఞప్తి చేశారు. గతంలో ఉన్న ఉమ్మడి జిల్లాలను నాలుగు నుంచి ఐదు జిల్లాలు ఏర్పడినాయి ఆ ప్రాంతాలలో ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ వస్తుందో ఆ ప్రాంతాలలో నూతన సిటిఓ కార్యాలయాలను మంజూరు చేసినట్లయితే చాలా బాగుంటుందని ఇప్పుడు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో ఎలా కొత్త జాయింట్ కమిషనర్ మరియు సిటిఓ కార్యాలయాలు మంజూరు చేసినారు అలాగనే ఈ ప్రాంతాలలో కూడా మంజూరు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఎక్కువ రెవెన్యూ రావడానికి అవకాశం ఉంటుంది ఒక కాళేశ్వరం జోన్ కు సంబంధించిన సర్కిల్ మూడు జాయింట్ కమిషనర్ కార్యాలయంలో ఉన్నాయి కనుక అలాంటి సర్కిళ్లను అన్నిటిని ఒక కాడ జతపరిచి రామగుండంలో నూతన వాణిజ్య పనుల జాయింట్ కమిషనర్ కార్యాలయానికి మంజూరు చేసినట్ల యితే అందరికీ చాలా బాగుంటుంది ఉద్యోగులు కూడా అందరూ ఒక ప్రాంతంలో ఉన్నట్టు ఉంటుంది కనుక రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఖమ్మం పట్టణంలో ఉన్న డిప్యూటీ కమిషనర్ కార్యాలయానికి జాయింట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ పోస్టును మంజూరు చేయాలని మా సంఘం పక్షాన గతంలో కూడా ఇప్పుడు ఉన్న తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు దృష్టికి తీసుకొని వచ్చినానని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ఈ మధ్యకాలంలో హైదరాబాద్లో నూతనముగా ఎన్నో జాయింట్ కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాలు మంజూరు చేశారు అలాగే దాదాపు నూతనముగా 25 దాదాపు వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం మంజూరు చేసినందుకు అక్కడ ప్రభుత్వ ఖజానాకు రెవిన్యూ రావడానికి చాలా మంచి అవకాశం ఉంది అక్కడ పనిచేస్తున్న వాణిజ్య పన్నుల శాఖలో అధికారులకు ఉద్యోగులకు ప్రతి ఒక్కరికి తొందరగా తొందరగా ప్రమోషన్లు కూడా రావడానికి మంచి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాణిజ్య పన్నుల శాఖ ఎక్సైజ్ శాఖ రెవెన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎం రఘునందన్ రావు ఎంతో చొరవ తీసుకోవటం వలన ఇన్ని కారణాలు హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలలో మంజూరైనాయి అలాగని మా కమిషనర్ వాణిజ్య పన్నుల శాఖ ఎం రఘునందన్ రావు కొంచెం చొరవ తీసుకొని మల్టీవన్ జోన్‌లో ఉన్న ప్రాంతాలలో కూడా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ కారణాలను మరియు సిటిఓ కార్యాలయాలను ఈ ప్రాంతాలలో కూడా మంజూరు చేసినట్ల యితే ఇంకా చాలా బాగుంటుందని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఇంకా ఎక్కువ రెవిన్యూ రావడానికి అవకాశాలు కూడా ఉంటాయని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.

# కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి

**-కేసుల దర్యాప్తు వేగవంతం చేసి నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలి : జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట జులై 14 :** ప్రతి కేసులో దర్యాప్తును వేగవంతం చేసి, శాస్త్రీయ ఆధారాలతో నాణ్యమైన విచారణ చేపట్టి నిందితులకు శిక్షలు పడేలా ప్రతి అధికారి కృషి చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిరిసిల్ల సబ్‌డివిజన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, శాంతిభద్రతల నిర్వహణ, పోలీసు సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రతి కేసులో శాస్త్రీయ,సాంకేతిక ఆధారాలు,ఫోరెన్సిక్ సాక్ష్యాలు, డిజిటల్ ఎవిడెన్స్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. నాణ్యమైన దర్యాప్తు ద్వారానే కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడతాయని,బాధితులకు పూర్తి స్థాయిలో న్యాయం జరుగుతుందని తెలిపారు.పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి, చట్టపరిధిలో బాధితులకు సత్వర న్యాయం అందించాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో అనుమానితులు, పాత నేరస్తులు, రౌడీషీటర్లను మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా తప్పనిసరిగా తనిఖీ చేసి నేరాల నియంత్రణను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ నేరాలను వేగంగా ఛేదించి బాధితులకు సత్వర న్యాయం అందించాలన్నారు.చట్టవ్యతిరేక కార్యక్రమాలు అయిన గంజాయి, గుడుంబా, పేకాట,పిడిఎస్ రైస్,అక్రమ ఇసుక రవాణా వంటి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచి దాడులు నిర్వహించి వాటికి అడ్డుకట్ట వేయాలని సూచించారు.ఈ సమావేశంలో డీఎస్పీలు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, మొగిలి, మధుకర్, ఆర్ఐ సురేష్, ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సీడబ్ల్యూసీ గోదాం నిర్మాణానికి స్థలపరిశీలన

**-సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద పరిశీలించిన జిల్లా కలెక్టర్, అధికారులు**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల, జులై 14 :** సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరే షన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్థల పరిశీలన చేశారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ వద్ద జిల్లా ఇందిరా మహిళాశక్తి భవనం సమీపంలో సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ (సీడబ్ల్యూసీ) గోదాం నిర్మాణానికి మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సీడబ్ల్యూసీ ఆర్ఎం ఎం విష్ణువర్ధన్, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్, ఎన్ని ఎకరాల స్థలం అందుబాటులో ఉందో ఆరా తీశారు. ఎన్నిఎకరాల్లో ఎన్ని టన్నుల సామర్థ్యం తో నిర్మిస్తారని జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు,తహసీల్దార్ మహేష్, సీడబ్ల్యూసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పురస్కారాలు పంపిణీ



**చురకలు ప్రతినిధి,మంథని, జులై 14 :** శ్రీ సీతారామ సేవా సదన్ కార్యాలయంలో విద్యార్థులకు పురస్కారాలు, గురువందన కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మొత్తం రూ 80 వేల విలువగల ఉపకార వేతనాలు అందజేశారు.ఐఐటి, ఎన్ఐటి వంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు రూ.లక్ష రూపాయలు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. సర్వేజన సుఖినోభవంతు అనే సేవ స్ఫూర్తితో విద్యార్థులకు విద్యలు ప్రోత్సాహం అందించడమే తమ సంస్థ లక్ష్యమని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపకులు నారాయణ గురుజీ,రాఘవేంద్రచార్య, సంస్థ అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు, సుబ్బారావు,మట్ట కాశం,అలిపిరి మహేష్, శ్రీ సీతారామ సేవ సదన్ కార్యదర్శి దుద్దిల్ల గణపతి, కోశాధికారి సాంబశివరావు, ఆర్థిక సలహాదారు హరి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హరిదాస్ నగర్‌లో పూర్తి స్థాయిలో సర్ ఫామ్స్ మ్యాపింగ్

**-బిఎల్వోలను వాలంటీర్లను అభినంధించిన తహాసిల్దార్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జులై 14 :** భారత ఎన్నికల సంగం అర్హులైన పౌరులను ఓటర్ల చేర్చి అనర్హులు జాబితాలో లేకుండా ఉండేందుకు సర్ రెవిజాన్ ప్రక్రియలో భాగంగా హరిదాస్ నగర్ గ్రామం పూర్తి స్థాయిలో మ్యాపింగ్ నిర్వహించడం జరిగిందని తహసీల్దార్ సుజాత తెలిపారు.దీనికి సహకరించిన గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేసారు,బిఎల్వోలు పంతంగి మహేష్, గుమ్మడి లక్ష్మి వాలంటీర్లు బొల్లు రాకేష్,మనుక విశాల్,పులి లతలను తహసీల్దార్ సుజాత సర్పంచ్ సిర్రం నాగరాజుయాదవ్ అభినందించారు.

## కూరగాయలు తినండి.. షుగర్ అదుపులో పెట్టుకోండి...

**-డాక్టర్ మోయిన్ పాషా**



**చురకలు ప్రతినిధికమాన్‌పూర్ జులై 14 :** ప్రతి షుగర్ వ్యాధిగ్రస్తులు కూర కాయలు తిని షుగర్ వ్యాధిని అదుపులో పెట్టుకోవాలని ఎం ఎం ఎస్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ మోయిన్ పాషా కోరారు.వివిధ కాయగూరల వివరాలు ఆయన వివరించారు.**కాకరకాయ:** ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి షుగర్ లివెల్స్ను పెరగకుండా చేస్తుంది.**బీరకాయ:** అధిక ఫైబర్ వల్ల ఇన్సులిన్ నిరోధకతను నియంత్రిస్తుంది.**సొరకాయ:** తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బ్లడ్ షుగర్ను నియరత్రస్తుంది తెలిపారు.

**బెండకాయ:** కార్బోహైడ్రేట్లు షుగర్గా మారడాన్ని నెమ్మదింపజేస్తుంది అన్నారు.

**గోరుచిక్కుడు:** దీనిలోని ఫైబర్ రక్తంలో గ్లూకోజ్ పెరగకుండా అడ్డుకుంటుంది తెలిపారు.

**మునగకాయ:** ఇందులోని అధిక ఫైబర్ ఉంటుందని జీర్ణక్రియను నియంత్రణలో సహాయపడుతుంది అని వివరించారు.

**మెంతికూర:** పోషకాలు పుష్కలంగా ఉండి చెక్కర స్థాయిలను అదుపులో ఉంచుతుంది అని తెలిపారు.

**పచ్చి బొప్పాయి:** ఫైబర్ కంటెంట్ వల్ల చెక్కర స్థాయులు పెరగకుండా కాపాడుతుంది అని పేర్కొన్నారు.

# ప్రమాదకరమైన కులవృత్తి గీతా కార్మిక వృత్తి

**-ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు ఇవ్వాలి**

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి,రాయికల్, జూలై14 :** అన్ని కులవృత్తుల్లో కేల్లా అత్యంత ప్రమాదాకరమైన కులవృత్తి గీతా కార్మిక వృత్తఅని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు.మంగళవారం రాయికల్ మండలం ఒడ్డెలింగపూర్ గ్రామంలో తాటి చెట్టుపై నుండి పడి గాయపడిన గీతా కార్మికుడు తిరుపతి గౌడ్ ను పరామర్శించి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ గీతా కార్మికులు ప్రమాదంలో తాత్కాలిక వైకల్యం కలిగితే 1లక్ష రూపాయలు,శాశ్వత అంగవైకల్యం కలిగితే 5లక్షలు,ఒకవేళ గీత కార్మికుడు చనిపోతే 10లక్షలు అందించి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. కాటమయ్య కిట్ల పంపిణీ చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ప్రారంభించారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నుండి కాటమయ్య కిట్ల పంపిణీ అనేది నామమాత్రంగా జరుగుతుందన్నారు.గీత వృత్తిపై ఆధారపడ్డ వారికి బెల్ట్ షాపులు అనేటివి చాలా అవరోధంగా తయారైనవని గ్రామానికి 10 బెల్ట్ షాపులకు తక్కువగా లేవని తెలిపారు.ప్రభుత్వానికి తాత్కాలికంగా ఆదాయంమార్గాలుమాత్రమే చూస్తుందని ప్రజల ఆరోగ్యం పట్ల ఆలోచిస్త లేదన్నారు.ఎక్సైజ్ శాఖ కండ్లకు గంతలు కట్టుకుంటుందని ట్రాఫిక్ పోలీసు లేము రోడ్లమీద నిలబడి పైపులేసి పైన్లు వేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ హరిచరన్,బర్కం మల్లేష్,గోపి రాజిరెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి,కొయ్యడి మహిపాల్ ,మహేష్ గౌడ్,శంకర్ నాయక్,మండ రమేష్, హరీష్,సుదీర్, మల్లన్న,రవి, నాగరాజు, శ్రీధర్ రెడ్డి,సాయి పాల్గొన్నారు.

# ఎరువుల ఉచిత రవాణా రద్దు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



చురకలు విలేకరి, జగిత్యాల, జూలై 14 : తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పీఏసీఎస్) ఎరువుల ఉచిత రవాణా సదుపాయాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని జగిత్యాల జిల్లా సహకార సంఘాల ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం వారు మాట్లాడుతూ ఈ నిర్ణయం రైతాంగంపై తీవ్రమైనభారాన్ని మోపుతుందని,కృత్రిమ కొరత,ధరల పెరుగుదలకు దారితీస్తుందని,పీఏసీఎస్ నిర్వహకులు సొంతంగా లారీలు మాట్లాడుకుని , రవాణా ఛార్జీలు భరించి ఎరువులు తెచ్చుకోవాల్సి వస్తుందని, ఇది రైతులకు అదనపు భారమన్నారు. ఉచిత రవాణా రద్దుతో ఎరువుల కొరత ఏర్పడి, రైతులు ప్రైవేటు డీలర్లను ఆశ్రయించాల్సి వస్తుందని, వారు నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరలకు ఎరువులను విక్రయించి రైతులను దోచుకునే అవకాశం ఉందని ఫోరమ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎరువుల ఉచిత రవాణా రద్దు ఉత్తర్వులను (జీవోను) తక్షణమే వెనక్కి తీసుకోవాలని, గతంలో ఉన్న విధంగానే మార్క్‌ఫెడ్ ద్వారా పీఏసీఎస్, డీసీఎంఎస్ కేంద్రాలకు ఉచితంగా ఎరువులను సరఫరా చేయాలని ఫోరమ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సహకార సంఘాల అధ్యక్షుల ఫోరమ్ అధ్యక్షులు డా. రాజా సుమన్ రావు, జగిత్యాల సహకార సంఘం అధ్యక్షులు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, పోతారం సంఘ అధ్యక్షులు సాగర్ రావు, చందోలి సంఘం వెంకట మాధవ రావు, నూకపెల్లి సంఘం అధ్యక్షులు మధుసుధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లంబర్ల, ఎలక్ట్రీషియన్‌ల సమస్యలు పరిష్కరించాలి

**-హుజురాబాద్‌లో ర్యాలీ**

**-తహసిల్దార్‌కు వినతి వినతి పత్రం**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూలై 14 :** హుజురాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్లంబర్,ఎలక్ట్రీషియన్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని స్వయంకృషి ప్లంబర్ యూనియన్ అధ్యక్షులు మోరే రవి, ప్రధాన కార్యదర్శి జున్నుతుల శ్రీనివాస్, శుభజ్యోతి ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంగెం వెంకటస్వామి, జున్నుతుల శ్రీనివాస్ కోరారు.మంగళవారం హుజూరాబాద్ పట్టణంలో ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లు తమ సమస్యలు పరిష్కరించాలంటూ పట్టణంలో వేర్వేరుగా ర్యాలీ నిర్వహించి హుజురాబాద్ తహసిల్దార్ జక్కని నరేందర్‌కు వినతి పత్రంలు అందజేశారు.అనంతరం మాట్లాడుతూ .....ప్లంబర్, ఎలక్ట్రీషియన్ కార్మికులు పేదరికంలోఉన్నారని వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని,యూనియన్ భవనం కోసం ప్రభుత్వ స్థలం ఒక గుంట కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పెరిగిన నిత్యావసర ధరలను దృష్టిలో పెట్టుకొని తమ కూలీ రేట్లను ఇటీవలే పెంచామని,పెంచిన రేట్లు అమలయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం లేబర్ కార్డులను 60 ఏళ్ల నుండి 70 ఏళ్ల వరకు వర్తించేలా పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వర్కర్స్ అసోసియేషన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారిణికి జిల్లా కలెక్టర్ అభినందన



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూలై 14 :** రాజన్న సిరిసిల్ల జిల్లా, వీర్నపల్లి మండలం, గర్జనపల్లి గ్రామంలోని బంగిరెడ్డి తండాకు చెందిన బుక్య సక్కుబాయి (తండ్రి: దవుడా) మహారాష్ట్ర రాష్ట్రంలోని పుణే నగరంలోని శ్రీ శివ ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్, మహాలుంగే లో 2026 జూలై 10, 11 తేదీలలో నిర్వహించిన 5వ ఇండియా తైక్వాండో ఓపెన్ పారా జాతీయ ఛాంపియన్‌షిప్ 2026-27 లో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి లిపారా పూంసే72 స్పోర్ట్స్ క్లాస్ విభాగంలో కాంస్య పతకం సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ గారు అభినందించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సక్కుబాయి విజయాన్ని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించి తెలంగాణతో పాటు భారతదేశానికి మరిన్ని పతకాలు సాధించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు.ఇక్కడ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్ ఉన్నారు.

## రైతు బీమా చెక్కు అందజేత



**చురకలు విలేకరి,మల్లాపూర్,జూలై 14 :** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు రైతు బీమా చెక్కును బాదిత కుటుంబ సభ్యులు నత్తి రాజు భార్యకు భీమా చెక్కును అందజేశారు. అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన మామిడి లక్ష్మికి ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడింగ్ పత్రాన్ని అందజేయగా ఆమె ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతిరెడ్డి, మండలాధ్యక్షుడు మాట్ల సోమయ్య, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, గాజుల గంగాధర్, నత్తి రాము, ఆయా గ్రామాల సర్పంచులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన



**చురకలు విలేకరి, మల్లాపూర్,జూలై 14 :** మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామపంచాయతీలో ఆవరణలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు అధ్యక్షులు రేవెల్లి తిరుపతి, కోశాధికారి కళ్లెం నాగేష్ రెడ్డి తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి సుమారు 250 మంది చికిత్సకు రాగా 60 మందిని చికిత్స నిమిత్తం రేకుర్తికి పంపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి, మెట్ పల్లి, అధ్యక్షులు శ్రీనివాసరావు, సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, నాయకులు గడ్డం లక్పతి రెడ్డి బాపురెడ్డి, మాధవరెడ్డి, మిల్క్ నవీన్ గంధాల శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బర్ల సూరికి సన్మానం



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, జూలై 14 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మెట్‌పల్లి పట్టణానికి చెందిన సీనియర్ నాయకులు బర్ల సూరి నియమితులయ్యారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. బర్ల సూరి నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎండి రయీస్, పలువురు వార్డు కౌన్సిలర్లు బర్ల సూరిని కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సన్మానించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులకు కాంగ్రెస్ పార్టీలో ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. బర్ల సూరి నియామకంతో జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వడి నర్సింగరావుకి, స్థానిక ప్రజాప్రతినిధులకు బర్ల సూరి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోటిలింగాలలోఎండోమెంట్ కమిషనర్,కలెక్టర్ క్షేత్రపర్యటన



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జులై 14 :** 2027 గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ముందస్తు ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయం,గోదావరి పరిసరాలను ఎండోమెంట్ కమిషనర్ హనుమంత రావు,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ వివిధశాఖలకు సంబందించిన అధికారులు మంగళవారం పర్యవేక్షించారు.ఎండోమెంట్ ఆధ్వర్యంలో ఆలయ గాలిగోపురం, చుట్టూ సాలారం తదితరఅభివృద్ధి పనులనిర్వాహణ, గోదావరి పరిసరాల్లో భక్తులకు వసతుల కల్పన,వెల్గటూర్ నుండి కోటిలింగాల వరకు నాలుగు లైన్ల రహదారి తదితర అభివృద్ధి పనుల గురించి అధికారులతోసమీక్షించారు. పనుల నిర్మాణం విషయంలో వెంటనే కార్యచరణ చేపట్టి త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.తొలివిడతలో ధర్మపురి, కోటిలింగాలకు 117కోట్లు మంజూరి కావడంతో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించడంతో అధికారులు కోటిలింగాల గోదావరితీరంలో స్నాన గట్టాలు, కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులతోపాటు భక్తుల సౌఖర్యాల ఏర్పాట్ల కోసం పరిసరాలను పరిశీలించారు. 2027లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరంకోటేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించా రు.అర్చకులు వీరికి పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,ఆర్డీఓ,ఎండోమెంట్, పంచాయితీ రాజ్, విద్యుత్తు, ఇరిగేషన్ తదితర అధికారులు, తహశీల్దార్ శేఖర్, ఎంపీఓ కృపాకర్,ఆలయ కార్య నిర్వాహకులు, స్థానిక ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# మధురమ్మ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-డీఈవో నరెడ్ల ప్రశాంత్ రెడ్డి**

**-మధ్యాహ్న భోజనం కార్మికులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జులై 14 :** హుజురాబాద్ ప్రాంతంలో గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ విద్యార్థులకు పాఠశాలలకు అందిస్తున్న సేవలు అభినందనీయమని డిఇఓ నరేడ్ల ప్రశాంత్ రెడ్డి అన్నారు. హుజురాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, సహాయకులకు, స్కావెంజర్లకు 120 మందికి గంగిశెట్టి మధురమ్మ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ జగదీశ్వర్ మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి నరెడ్ల ప్రశాంత్ రెడ్డి గారి చేతుల మీదుగా సస్త్ర పబ్లిక్ స్కూల్ లో చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ విడపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో డీఈవో ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ జగదీశ్వర్ విద్యాశాఖ కి చేస్తున్న సేవలను కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని అందించి విద్యార్థులకు, సిబ్బందికి భవిష్యత్తులో కూడా సేవలందించాలని కోరారు. మధ్యాహ్న భోజన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ వంటగదిని పరిశుభ్రంగా ఉంచి ఆరోగ్యకరమైన రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు.నిర్వాహకులకు బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ.. జగదీశ్వర్ 2011 నుండి విద్యార్థులకు టాలెంట్ పోటీల నిర్వహణ పరీక్ష ప్యాడుల పంపిణీ, ప్లేట్ల పంపిణీ ఇతర ప్రోత్సాహకాలతో పాటు సమాజసేవలో అనాథలకు వృద్ధులకు ఉపాధి కూలీలకు అనేక సందర్భాల్లో చేస్తున్న సేవలను గుర్తు చేస్తూ అభినందించారు. మధుర అమ్మ ట్రస్ట్ నిర్వాహకుడు డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ.. తాను ఎవరి గుర్తింపు కోసం ఈ కార్యక్రమాలు చేయడం లేదని ఒక ఉపాధ్యాయునిగా విద్యార్థులకు సమాజానికి నా వంతు సహాయం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి కర్ర అశోక్ రెడ్డి, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్స్ దేవారం మేరీ శోభారాణి, అనురాధ, శ్రీ భవాని, సస్త్ర పబ్లిక్ స్కూల్ కరెస్పాండెంట్ మారబోయిన వేణుమాధవ్, ప్రిన్సిపాల్ ముంజాల సంగీత, పాఠశాల సహాయక ఉపాధ్యాయ బృందం, సీఆర్పీలు రవి బాబు, రమేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# తండా రైతుల పట్టాదార్ పాస్‌బుక్కుల సమస్య పరిష్కరించాలి

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 14 :** అలియా నాయక్ తండా రైతుల పట్టాదార్ పాస్‌బుక్కుల సమస్య పరిష్కరించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి అధికారులకు సూచించారు. రాయికల్ మండలం ఆలియా నాయక్ తండాలో రైతులు ఎదుర్కొంటున్న పట్టాదార్ పాస్‌బుక్ సమస్యను మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధించిన అధికారులకు సూచించారు.మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆలియా నాయక్ తండాలోని 156 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిని దళితులు,గిరిజనులు, నిరుపేద రైతులు గత 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు వారికి పట్టాదార్ పాస్‌బుక్కులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ధరణి, భూ భారతి రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోవడంతో కొత్త పట్టాదార్ పాస్‌బుక్కులు అందలేదన్నారు.దీంతో రైతు భరోసా, రైతు బీమా వంటి ప్రభుత్వ పథకాలతోపాటు ప్రస్తుతం యూరియా ఎరువు పొందడంలో కూడా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. గతంలో ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో ఆర్డీఓను కలిసి సమస్య పరిష్కరించాలని కోరగా, రాయికల్ ఎంఆర్ఓకు ఆదేశాలు జారీ చేశారని, సంబంధిత ఫైలు కార్యాలయంలోనే ఉందని గుర్తు చేస్తూ వెంటనే పరిష్కారం చూపాలని ఎంఆర్ఓను కోరారు. వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ రాయికల్ మండలంలోని ఆలియా నాయక్ తండా, కైరిగూడెం, వస్తాపూర్, ధావన్‌పల్లి, కట్కాపూర్ తండా గ్రామాల రైతులకు కూడా ఇదే సమస్య ఉందని తెలిపారు. పాత పట్టాదార్ పాస్‌బుక్కులు ఉన్నప్పటికీ కొత్త పాస్‌బుక్కులు లేకపోవడంతో యూరియా పొందలేకపోతున్నారని, సాగు చేస్తున్న పంటల ఆధారంగా వారికి యూరియా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు ప్రస్తుతం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్టీల రిజర్వేషన్లు 6 శాతం నుంచి 10 శాతానికి పెంచడం, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, కేసీఆర్ కిట్, పెన్షన్లు వంటి పథకాలు గతంలో లభించాయని, ప్రస్తుతం అవి అందడం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు తాటిపర్తి సీకే రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, నందు నాయక్, గోపి రాజిరెడ్డి, బర్కం మల్లేశ్, రాజు, మహేశ్, కొయ్యేడి మహిపాల్, హరీశ్, సుధీర్, మంద రమేశ్, గంగారెడ్డి, నాగరాజు, శ్రీధర్ రెడ్డి, సుధీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీసీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జులై 14 :** జగిత్యాల బీసీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలను మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్.ఎం.సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కళాశాలలోని వంటశాల, స్టోర్‌రూమ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, బూస్టర్ మెనూ అమలు, ఆహార పదార్థాల కేటాయింపుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పంక్తిలో కూర్చుని భోజనం చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని కళాశాల ప్రిన్సిపాల్,జిల్లా అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.అలాగే విద్యార్థులు ప్రస్తావించిన మౌలిక సదుపాయాల సమస్యలపై వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.కళాశాల భవనానికి సంబంధించిన అంశాలపై కూడా అధికారులతో చర్చించారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కళాశాల హెల్త్ సూపర్వైజర్‌కు సూచించిన ఎమ్మెల్యే, అవసరమైన ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల డైట్ చార్జీలను 40శాతం పెంచడం, పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో ఉదయం అల్పాహార పథకాన్ని అమలు చేయడంపై ముఖ్యమంత్రికి విద్యార్థుల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే తమ సమస్యలను స్వయంగా తెలుసుకుని స్పందించినందుకు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి-శ్రీనివాస్, కౌన్సిలర్ సాయి కిరణ్, కో-ఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జయరాజ్, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థినికి బ్రెయిన్ జిమ్,అర్థమెటిక్ పోటీలో బంగారు పతకం




**చురకలు విలేఖరి,కరీంనగర్, జులై, 14 :** విద్యార్థులకు పోటీతత్వాన్ని అలవర్చానని మరియు వివిధ పోటీలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించడం ద్వారా సమాజంలో ఉత్తమ స్థానాలను కైవసం చేసుకోవడంలో ఎటువంటి సందేహం లేదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాఠశాల చెందినటువంటి విద్యార్థినికి రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలలో బంగారు పతకం రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరైవారు మాట్లాడారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా వాటి పట్ల ఆసక్తి పెరుగుతుందని మరియు పోటీలను పాల్గొనడానికి అర్హత సాధిస్తరని వారు చెప్పారువిద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడంలో ఎస్ఐపి వారు సఫలీకృతులు అయినారని మరియు ఎన్నో కార్యక్రమాల నిర్వహణ ద్వారా వారు నీటికి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉన్నారని వారు చెప్పారు. పాఠశాల చెందినటువంటి ఈ.అన్విత, 8వ తరగతి,బంగారు పతకం, ప్రశంసా పత్రం మరియు ట్రోఫీ గెలుచుకున్నదని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.